విషయము నెం.304          రి.క.నెం.1715/92/జి2

విషయము:- సర్వే నెం.109 చినముషిడివాడ గ్రామం కమ్యూనిటీ హాలు నిర్మాణం గూర్చి.

oooo

ఎజెండా నోటు:

మాష్టరు ప్లాను ప్రకారం పెందుర్తి గ్రామమును గ్రోత్ సెంటర్‌గా గుర్తించుట జరిగినది. చినముషిడివాడ మొదలగు గ్రామములతో పెందుర్తి గ్రామము ముఖ్యమైన సెంటరుగా అభివృద్ధి చెందుచున్నది. చినముషిడివాడ పెందుర్తి గ్రామమునకు దగ్గరగానూ, అరకు రోడ్డునకు చేరువుగా నున్నది. మండల ఆఫీసు, జూనియర్ కళాశాల, వెనుకబడిన తరగతుల కోలనీలు మరియు ప్రైవేటు లేఅవుట్లు అభివృద్ధి చెందుచుండుటచే చిన్న పట్టణంగా మార్పు చెందుచున్నది. అందుచేత సరియైన ప్రజోపయోగ సదుపాయములు కల్పించవలసి యున్నది. చినముషిడివాడ గ్రామములో శ్రీ యం.దేవుడు గారు, వుడా మెంబరు వారు 1000 చ.గ.ల విస్తీర్ణంతో కమ్యూనిటీ హాలు యు.డబ్ల్యు.యస్. లేఅవుట్ ఖాళీగా ఉన్న స్థలంలో కట్టుటకు తన అభిప్రాయమును వెలిబుచ్చినారు. చినముషిడివాడ గ్రామ పంచాయితీ వారు కూడా తమ తీర్మానంలో వుడా వారిని కమ్యూనిటీ హాలు పైన తెల్పిన స్థలంలో కట్టవలసినదిగా తీర్మానించి యున్నారు. పై కమ్యూనిటీ హాలు విస్తీర్ణం 1,000 చ.గ.లు. దీనిని నిర్మించుటకు రూ.2.00 లక్షలు ఖర్చు అగును. పరిపాలనార్హమైన ప్లానులు, అంచనాలు, డిజైనులు తయారు చేయుటకునూ, సదరు ప్రతిపాదనలు నగరాభివృద్ధి సంస్థ కమిటీ ముందు ఆమోదం కొరకు ఉంచడమైనది.

304. Approved.

R.S.